# Andhra Jyothi

## Drop in fresher intake from campuses by IT sector: study

Date: 12/01/2018 | Edition: Hyderabad | Page: 2 | Source: Bureau | Clip size (cm): W: 8 H: 11

India Media Monitor

Clip: 1 of 1


# ఐటీ వెలవెల

» **23% పడిపోయిన నియామకాలు.. టైర్2, టైర్3 పట్టణాల్లో 38% మాత్రమే**

» **విజ్డమ్‌జాబ్స్.కాం అధ్యయనంలో వెల్లడి**

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్లు పడిపోయాయి. టైర్1 నగరాల్లో 75% మాత్రమే ప్లేస్‌మెంట్లు జరుగుతుంటే.. టైర్2, టైర్3 నగరాల్లో ఇవి 38% మాత్రమే. ఐటీ సర్వీసుల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్లు 23% పడిపోతే.. కోర్ ఇంజనీరింగ్‌లో ఇది 26% ఉంది. ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ పోర్టల్ 'విజ్డమ్ జాబ్స్.కాం' నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, పుణెల్లోని 120 కంపెనీలు, 50 విద్యా సంస్థల్లో ఇది సర్వే చేసింది. ప్రఖ్యాత విద్యా సంస్థల్లో ప్లేస్‌మెంట్లు కొద్దిగా పెరిగినా, పట్టణాల్లోని కాలేజీల్లో మాత్రం సగానికి సగం పడిపోయాయి. గత రెండేళ్లుగా టైర్2, టైర్3 విద్యా సంస్థల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్లు 21% తగ్గితే, క్యాంపస్‌లకు కంపెనీల రాక 30% పడిపోయింది. అదే సమయంలో, కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్, డాటా సైన్స్, రోబోటిక్స్, ఆగ్మెంటెడ్, వర్చ్యువల్ రియాలిటీ తదితరాలకు పెద్దపీట వేస్తున్నాయి. అవి చదివిన విద్యార్థులకు 35-40% అధికంగా చెల్లించడానికి చాలా కంపెనీలు ముందుకొస్తున్నాయి. ద్వితీయ శ్రేణి పట్టణాల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, అనలిటికల్ స్కిల్స్ లేకపోవడం విద్యార్థులకు సమస్యగా మారింది. టైర్1 నగరాల్లో కేవలం 19% ఇంజనీరింగ్ పట్టభద్రులు మాత్రమే కొలువులు సాధిస్తుంటే, మిగిలిన పట్టణాల్లో అది 14% మాత్రమే. క్యాంపస్ సెలక్షన్లలో 2014-15లో 78%, 2015-16లో 79% మందికి ఉద్యోగాలు వస్తే 2016-17లో అది కాస్తా 66%కి పడిపోయింది.